సాక్షి ప్రకాశం

ఆదివారం । 14 । జనవరి । 2024

మంచు వేళలో శ్రీగిరి గిరి ప్రదక్షిణ



ఒంగోలు మెట్రో: మంచు తెరల మధ్య శ్రీనివాసుని నామస్మరణతో గోవింద నామాలు, వేంకటేశ్వరుని సుప్రభాతం చదువుకుంటూ వందలాది మంది భక్తులు శ్రీగిరి గిరిప్రదక్షిణ చేసి శ్రీనివాసుని దర్శించుకున్నారు. శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో స్వామి జన్మనక్షత్రం శ్రవణా నక్షత్రం రోజున నిర్వహిస్తున్న శ్రీగిరి గిరి ప్రదక్షిణలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. శనివారం ఉదయం 5 గంటల నుంచి స్థానిక బాపూజీ గోసంరక్షణ సంఘం నుంచి గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది.

గరిష్టం/కనిష్టం
30/22

వాతావరణం

ఉదయం ఆకాశం మేఘావృతమై ఉంటుంది. గాలిలో తేమశాతం అధికంగా ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలి

ఒంగోలు: సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ శిద్దా వీర వెంకట సుధీర్‌కుమార్, మాజీమంత్రి శిద్దా రాఘవరావు తదితరులు ఆకాంక్షించారు. తెలుగు ప్రజలకు అత్యంత ప్రీతిపాత్రమైన పండగను భక్తిశ్రద్ధలతో, సుఖ సంతోషాలతో కుటుంబ సమేతంగా జరుపుకోవాలని ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఓపెన్ యూనివర్శిటీ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఒంగోలు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ బీఏ/బీకాం/బీఎస్సీ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ రీజినల్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ, ఇంటర్ , పాలిటెక్నిక్ ఉత్తీర్ణులైన వారు డిగ్రీలో చేరేందుకు అర్హులన్నారు. డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఇప్పటికీ ట్యూషన్ ఫీజు చెల్లించని విద్యార్థులు ఈనెల 31వ తేదీ లోగా ఫీజు చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు 7382929613 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు



ప్రజావేదికలో పాల్గొన్న డ్వామా పీడీ శీనారెడ్డి

కొండపి(సింగరాయకొండ): ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ శీనారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శీనారెడ్డి మాట్లాడుతూ జాబ్‌కార్డులకు సంబంధించి హాజరు, పనిచేసిన కొలతల విషయంలో అవకతవకలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక తనిఖీ సిబ్బంది మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పనులు జరిగిన ప్రదేశంలో కొలతలు తీసేందుకు అనువుగా లేవని తేల్చిచెప్పారు. ఏపీడీ వెంకటస్వామి మాట్లాడుతూ ఇకపై పనులు జరిగే ముందు, పనులు జరిగిన తర్వాత ఫొటోలు తప్పనిసరిగా తీయాలన్నారు. ఎంపీడీఓ రమణమూర్తి, ఎస్ఆర్‌పీ సుబ్బారావు, ఏపీఓ మహాలక్ష్మి, వాసంతి, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

57 కేజీల ముళుగు జంతువు అవశేషాలు స్వాధీనం



ముళుగు జంతువు అవశేషాలు

టంగుటూరు: బెంగళూరు నుంచి విజయవాడ తరలిస్తున్న ముళుగు జంతువు అవశేషాలను పోలీసులు టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు సింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో టంగుటూరు ఎస్సై ఖాదర్‌బాషా, సెబ్ సీఐ లత ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో బెంగళూరు నుంచి విజయవాడ వెళ్తున్న జబ్బర్ ట్రావెల్స్ బస్సును తనిఖీ చేయగా అందులో మూడు బ్యాగ్లు ఉన్నాయి. వాటిని పరిశీలించగా అడవిలో తిరిగే ముళుగు జాతికి చెందిన జంతువు అవశేషాలు 57 కేజీలు గుర్తించారు. ఇవి ఆయుర్వేద మందులో చైనాకు ఎగుమతి అవుతాయి. వీటి విలువ సుమారు రూ.50 లక్షలు ఉంటుందని తెలిపారు. అయితే వీటిని తరలిస్తున్న వ్యక్తి మధ్యలోనే దిగిపోయాడు. అతని వివరాల కోసం సెబ్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

పండగటూరు..

చదువులు..ఉద్యోగాల రీత్యా నగరాలు, ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో ఉన్న వారు సంక్రాంతికి సొంతూళ్ల బాట పట్టారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ వంటి మహానగరాల్లో ఉన్న వారు తమ వారితో సంబరాలు జరుపుకునేందుకు పెద్ద ఎత్తున జిల్లాకు తరలివస్తున్నారు. దీంతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు రద్దీగా మారిపోయాయి. ఒకవైపు పొరుగు ప్రాంతాల నుంచి జిల్లాకు వచ్చే వారు..జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారితో బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోయాయి. ప్రత్యేక బస్సులకు ఆర్టీసీ అదనపు చార్జీలు వసూలు చేయకపోవడంతో ఎక్కువ మంది బస్సు ప్రయాణాలకే మొగ్గు చూపారు. పల్లెల్లో అంతటా సందడి వాతావరణం నెలకొంది.

- మహా నగరాల నుంచి జిల్లాకు
- సంక్రాంతికి సొంతూళ్లకు రాక
- పల్లెలన్నీ సందడి..సందడిగా
- కిటకిటలాడుతున్న బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు



ప్రయాణికులతో రద్దీగా ఉన్న ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్



సీటు కోసం బస్ కిటికీలోంచి చంటిబిడ్డను లోపలకు అందిస్తున్న ప్రయాణికుడు

ఒంగోలు: సంక్రాంతి అనగానే ఊళ్లన్నీ సందడి..సందడిగా మారిపోతాయి. వివిధ కారణాలతో సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారు సొంతూళ్లకు చేరుకుంటారు. వీరిని తీసుకువచ్చేందుకు బస్సులు, రైళ్లు కిక్కిరిశాయి. ఆర్టీసీ ముందస్తు ప్రణాళికతో రెగ్యులర్ సర్వీసులతో పాటు ప్రత్యేక సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. ప్రధానంగా హైదరాబాద్ నుంచి ఎక్కువ సర్వీసులు ఏర్పాటు చేసింది. ఛార్జీలు పెంచకపోవడంతో గతంతో పోలిస్తే ఈ ఏడాది ఆర్టీసీ బస్సుల్లో రద్దీ ఎక్కువగా కనిపించింది. పండుగ షాపింగ్ నిమిత్తం పల్లెల నుంచి పట్టణాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో బస్సులన్నీ కిక్కిరిశాయి. దీంతో అధికారులు పామూరు, కందుకూరు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి , గుంటూరు రూట్లలో అదనంగా ప్రత్యేక బస్సులు నడిపారు.

రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు

ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. గిద్దలూరు, మార్కాపురం, పొదిలి, కనిగిరి, ఒంగోలు డిపోల నుంచి 165 ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. హైదరాబాద్ నుంచి 150 సర్వీసులు, బెంగళూరు నుంచి 5, చెన్నై నుంచి 10 సర్వీసులు తిప్పుతున్నారు. రద్దీని బట్టి అదనపు సర్వీసులను తిప్పుతున్నారు. ఈ బస్సులకు సంబంధించి ముందస్తు రిజర్వేషన్ సౌకర్యంతో పాటు అదనపు ఛార్జీల భారాన్ని తొలగించారు. ప్రయాణికులకు చిల్లర సమస్య లేకుండా ఫోన్‌పే, గూగుల్‌పే, క్యూఆర్ కోడ్ స్కానింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. రానుపోను ఒకేసారి టిక్కెట్ రిజర్వు చేసుకుంటే 10శాతం రాయితీ కూడా అందిస్తున్నారు. ఇక ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేకంగా కాల్ సెంటర్ సౌకర్యం కల్పించారు. అత్యధికంగా 11వ తేదీ 39 బస్సులు, 12న 55 సర్వీసులు, 13న 44 సర్వీసులు అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటిలో 72 సూపర్ లగ్జరీ, 57 సర్వీసులు అల్ట్రాడీలక్స్ పండుగ స్పెషల్‌గా ఏర్పాటు చేశారు. 11వ తేదీ నుంచి జిల్లాలోని ఐదు డిపోల నుంచి అదనపు బస్సులను ఏర్పాటు చేశారు. ముందుగా హైదరాబాద్ నుంచి ఒంగోలు 22 సర్వీసులను నడపాలని అధికారులు నిర్ణయించారు. అయితే రద్దీ ఎక్కువగా ఉండడంతో అదనంగా మరో మూడు సర్వీసులను నడుపుతున్నారు. అలాగే గుంటూరుకు నాలుగు, కనిగిరికి 4, పామూరుకు రెండు సర్వీసులను ఒంగోలు నుంచి తిప్పుతున్నారు. మార్కాపురం నుంచి హైదరాబాద్‌కు ప్రతి రోజూ ఏడు సర్వీసులు నడుస్తాయి. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనంగా 10 సర్వీసులు తిరుగుతున్నాయి. హైదరాబాద్, గిద్దలూరు మధ్య 14 సర్వీసులు, కనిగిరి, హైదరాబాద్‌ల మూడురోజులుగా రద్దీ ఎక్కువగా ఉండడంతో 11వ తేదీ 15, 12వ తేదీ 20, 13వ తేదీ 16 బస్సులను నడిపారు. కనిగిరి, విజయవాడల మధ్య 10, చెన్నైకి రెండు, ఒంగోలుకు 5 సర్వీసులు నడుపుతున్నారు.



స్వగ్రామాలకు వెళ్ళేందుకు బస్ ఎక్కుతున్న ప్రయాణికులు



బస్‌లో సీటు కోసం ప్రయాణికుల తిప్పలు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

ప్రతి కార్యకర్తను కలుపుకొనిపోతా

- ఆత్మీయ సమావేశంలో మంత్రి మేరుగ నాగార్జున

నాగులుప్పలపాడు: పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి కార్యకర్తను కలుపుకొని నియోజకవర్గంలో మరోసారి పార్టీ జెండా ఎగురవేద్దామని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున అన్నారు. మండలంలోని అమ్మనబ్రోలు గ్రామంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న ప్రజారంజక పాలనతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని, దీని ద్వారా ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కులాలు, మతాలు , పార్టీలు చూడకుండా ఇప్పటికే ప్రజల ఖాతాల్లోకి నేరుగా రూ.2.4 లక్షల కోట్లను నేరుగా ప్రజలకు అందించడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సంతనూతలపాడు నియోజకవర్గానికి తాను రావాల్సి వచ్చిందని, నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తను కలుపుకుపోయి బాలినేని శ్రీనివాసరెడ్డి అండదండలతో సంతనూతలపాడు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను మరొకసారి ఎగురవేస్తానని అన్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు గెలుపు కోసం సమష్టిగా ముందుకు సాగాలని కోరారు. నాయకుల మధ్య ఉన్న చిన్న చిన్న మనస్పర్థలను తొలగించి ప్రతి నాయకుడు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేలా చూస్తానన్నారు. తొలుత పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న మహానేత వైఎస్సార్, డాక్టర్ అంబేడ్కర్, పొట్టి శ్రీరాములు, ప్రకాశం పంతులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుండ్లకమ్మ లెఫ్ట్ కెనాల్ పరిధిలో పంటలు వేసిన రైతులు నీరు లేక ఇబ్బందుల పడుతున్న అంశాన్ని మండల పార్టీ నాయకులు, రైతు సంఘ నాయకులు మంత్రి నాగార్జున దృష్టికి తీసుకెళ్లటంతో..వెంటనే కలెక్టర్ దినేష్‌కుమార్, ఇరిగేషన్ ఈఎన్‌సీ నారాయణరెడ్డితో మాట్లాడి రైతాంగానికి ఉన్న నీటి అవశ్యకతపై మాట్లాడి త్వరలో పంటలకు నీరు అందించాలని కోరారు. ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, లిడ్‌క్యాప్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, జగనన్న ఫౌండేషన్ చైర్మన్ వారా వీర్రాజు , ఓబుల్‌రెడ్డి, పోలినేని కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ బత్తుల రవీణ, కాట్రగడ్డ శ్రీనివాసరావు, ఉన్నం శ్రీనివాసరావు, షేక్ సల్మా, ఘట్టమనేని అశోక్, బత్తుల కొండయ్య, కాటూరి ఆదెయ్య పాల్గొన్నారు.

కోడి పందేలు నిషేధం

- జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ బేబి రాణి



జేడీ డాక్టర్ బేబిరాణి

ఒంగోలు సెంట్రల్: కోడి పందేలు నిర్వహించడం జంతు హింస చట్టం ప్రకారం పూర్తిగా నిషేధమని జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ బేబిరాణి అన్నారు. సంక్రాంతి పండుగకు కోడి పందేలు నిర్వహించే అవకాశం ఉన్నందున కలెక్టర్ ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ సిబ్బంది సహకారంతో గ్రామాల్లో నిఘా ఉంచుతామన్నారు. పోలీస్, రెవెన్యూ యంత్రాంగాన్ని అనుసంధానం చేసుకొని పశుసంవర్ధక శాఖ సిబ్బంది నిఘా ఉంచి పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. కోడి పందేలకు స్థలాన్ని ఇవ్వడం లేదా సహకరించడం, జంతు నిషేద చట్టం ప్రకారం నేరమని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు అరికట్టేందుకు సహకరించాలని కోరారు.

గుంపులు గుంపులుగా వచ్చినా ఏం చేయలేరు..

- అవాస్తవాలతో ప్రతిపక్షం కాలక్షేపం
- జగనన్న ముందు వారి అడ్రస్ గల్లంతే
- వెలిగొండకు వెలుగునిచ్చింది వైఎస్సారే
- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్



ఆలయంలో పూజలు చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, ఇతర ఏ పార్టీలైనా గుంపులు గుంపులుగా వచ్చినా జగనన్న ముందు వారి అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఎన్నికల్లో ఎంత మంది కలిసి వచ్చినా వైఎస్సార్ సీపీ జెండాను కూడా తాకలేరని, జగనన్న సైనికులు ముందు వారు బలాదూర్ అవుతారని స్పష్టం చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన తర్వాత తొలిసారి యర్రగొండపాలెంకు వచ్చిన ఆయన శనివారం స్థానిక రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో మాట్లాడారు. పశ్చిమ ప్రకాశాన్ని సస్యశ్యామలం చేయాలన్న లక్ష్యంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వెలిగొండ ప్రాజెక్టుకు వెలుగునిచ్చారని, ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండడుగులు ముందుకేసి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారన్నారు. చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్న సమయంలో జిల్లాలో 16 సార్లు పర్యటించినా వెలిగొండ ప్రాజెక్టు పనులు ఇంచి కూడా ముందుకు కదల్లేదన్న విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. జగనన్న పాలనలో కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. నియోజకవర్గంలో 2,011,73 ఓట్లు ఉండగా అందులో 1,84, 340 మంది వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారేనని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను జగనన్న నెరవేర్చుతున్నారన్నారు. అందుకు నిదర్శనంగా విజయవాడ నడిబొడ్డున సుమారు రూ.400 కోట్లతో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. తాను ఈ రోజు నుంచి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, నేరుగా వచ్చి మాట్లాడవచ్చన్నారు. త్వరలో మండలాల వారీగా పరిచయ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తొలుత బస్టాండ్ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ, బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం, వైఎస్ రాజశేఖరరెడ్డి, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంపీపీలు దొంతా కిరణ్‌గౌడ్, కందుల వెంకటయ్య, జెడ్పీటీసీలు విజయభాస్కర్, వాగ్యానాయక్, పీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ బాలగురవయ్య, వాణిజ్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీ సుబ్బారావు, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, బీవీ సుబ్బారెడ్డి, జి.రమణారెడ్డి, పోలిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీలు డి.వెంకటరెడ్డి, ఎ.రామిరెడ్డి, ఎ.ఆంజనేయరెడ్డి, ఎం.సుబ్బారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జబీవుల్లా, వైఎస్సార్ సీపీ క్రిష్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు చేదూరి కన్న పాల్గొన్నారు.

ఆలయంలో తాటిపర్తి ప్రత్యేక పూజలు

త్రిపురాంతకం మండలం బాలత్రిపుర సుందరి, పార్వతీ త్రిపురాంతకేశ్వర ఆలయాల్లో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల ఈవో చెన్నకేశవరెడ్డి స్వాగతం పలికారు. పూజారులు ప్రసాద శర్మ, విశ్వనారాయణశాస్త్రి కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించి వేద ఆశీర్వచనలు పలికారు. ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల అంజనేయరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ ఎల్లారెడ్డి, సర్పంచ్ పి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యము

ఆధునిక వైద్యానికి చిరునామా ఒంగోలు







ఒంగోలు టౌన్: కోస్తాంధ్రలో కీలక నగరమైన ఒంగోలు ఇటీవల కాలంలో ఆధునిక వైద్యానికి చిరునామాగా మారింది. మెట్రో నగరాలకు దీటుగా ఇక్కడ అనేక సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలు వెలిశాయి. మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. గతంలో ఎలాంటి ఆరోగ్య సమస్య తలెత్తినా ఇరుగుపొరుగు జిల్లాలకు గానీ, పొరుగునే ఉన్న చెన్నై వంటి పట్టణాలకు పరుగులు పెట్టేవారు. క్రమేణా ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఒంగోలు నగరం మెడికల్ హబ్‌గా మారిందని చెప్పవచ్చు.

ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్‌ను ప్రకాశం జిల్లా రీజియన్‌లోనే మొట్టమొదటి సూపర్ స్పెషాలిటీ కార్పొరేట్ వైద్యశాలగా చెప్పవచ్చు. జిల్లాలో తొలి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసి చరిత్ర సష్టించిన ఈ వైద్యశాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్య చికిత్స అందిస్తున్నారు. కేవలం మహానగరాలలోని కొన్ని వైద్యశాలలో మాత్రమే ఉన్నటువంటి అత్యంత ఆధునిక వైద్య పరికరాలు కలిగిన ఏకైక వైద్యశాలగా పేరొందింది. ఉమ్మడి ప్రకాశం, కర్నూలు, నెల్లూరు, తిరుపతిలో లేని అత్యంత ఆధునికమైన 160 స్లైస్ సిటీ మిషన్ ఈ వైద్యశాలలో ఉంది. అన్ని రకాల సాధారణ సిటీ స్కానింగ్‌లతో పాటుగా సిటీ యాంజియో కూడా తీయడం ఈ మెషిన్ ప్రత్యేకత. అలాగే సెంట్రల్ మానిటరింగ్ సిస్టం కలిగిన అడ్వాన్స్‌డ్ ఐసీయూ సౌకర్యం ఉంది. వేగవంతమైన వ్యాధి నిర్ధారణ, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన చికిత్స , 24 గంటలు అందుబాటులో ఆధునిక వైద్యం అందిస్తున్న ఆస్టర్ రమేష్ ఇప్పుడు ఒంగోలు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య భరోసా ఇస్తుంది.

■ గుండెవ్యాధికి కిమ్స్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్యం అందుతోంది. ఇటీవల ఒంగోలు నగరానికి చెందిన ఒక వ్యక్తికి అరుదైన చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఎడమవైపు కవాటం మార్చడమే కాకుండా కుడి కవాటాన్ని రిపేరు చేయడం, గుండె రక్తనాళానికి బైపాస్ సర్జరీను ఒకేసారి చేసి సర్జన్ డాక్టర్ పొన్నపాటి లక్ష్మణ్‌రెడ్డి రికార్డు సృష్టించారు. ఇలా మల్టీపుల్ సర్జరీ చేయడం వైద్య రంగంలో చాలా అరుదైంది. మెట్రో నగరాలకు పరిమితమైన ఇలాంటి ఆపరేషన్‌తో పాటుగా కాళ్ల నరాలకు బ్లాక్ సంబంధించి ఫెమొరల్ బైపాస్ గ్రాఫ్ట్, చెడిపోయిన ఊపిరితిత్తులను తీసేసే లొబెక్టమీ ఆపరేషన్లను సైతం కిమ్స్ వైద్యశాలలో చేస్తున్నారు. గత 8 నెలల్లో కిమ్స్ వైద్యశాలలో 220 బైపాస్ సర్జరీలు చేయడం విశేషం.


5వ వార్షికోత్సవాన్ని నిర్వహించుకుంటున్న శ్రీ వెంకటేశ్వర షుగర్, థైరాయిడ్ అండ్ జనరల్ హాస్పిటల్‌లో షుగర్, థైరాయిడ్‌లకు మంచి వైద్యం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుంది. వికలాంగులకు ఉచిత ఓపీ సౌకర్యం, పెద్ద వయసు ఉన్న వ్యక్తులకు వీడియో కాల్ ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. రాజాపానగల్ రోడ్డులోని ప్రీతి డెంటల్ క్లినిక్ ఆధునిక వైద్య పరికరాలతో, ఆధునిక వైద్యసేవలను అందిస్తుంది. చిన్నపిల్లల దంత సమస్యలకు ఆధునిక టెక్నాలజీతో వైద్యం చేస్తున్నట్లు డాక్టర్ శ్యామ్ రాహుల్ తెలిపారు. అంజయ్య రోడ్డులో ఉన్న ఉషా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ సునీల్ కిషోర్ అంతర్జాతీయ వైద్య పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్లాస్టిక్ సర్జరీలు చేస్తున్నారు. కాస్మోటిక్ సర్జరీ ద్వారా అవాంఛిత రోమాలను తొలగించడం, మగవారి ఉదరభాగాన్ని తగ్గించడం, ఆడవారి బ్రెస్ట్ సైజు తగ్గించే, పెంచే సర్జరీలు చేస్తున్నారు. దీంతో ప్లాస్టిక్ సర్జరీల కోసం ఇప్పుడు ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయింది.

కర్నూలు రోడ్డులోని సురక్ష హాస్పిటల్‌లో షుగర్ వ్యాధి నియంత్రణలో ఆధునిక వైద్య చికిత్సా విధానమైన కాంప్రహెన్సివ్ డయాబెటలాజీ ల్యాబ్‌ను సంక్రాంతికి ప్రారంభించారు. ఈ వైద్యశాలలో లేపరోస్కోపిక్ విభాగంతో పాటుగా జనరల్ మెడిసిన్, ఫిజియోథెరపీ విభాగాలు కూడా అందుబాటులో ఉన్నట్లు డాక్టర్ మురళి తెలిపారు.కిడ్నీ వ్యాధులకు అంజయ్య రోడ్డులోని ఎంకేఆర్ హాస్పిటల్‌లో అత్యంత ఆధునిక వైద్యం అందిస్తున్నారు. కిడ్నీలో రాళ్లు, మూత్ర సమస్యలు, వరిబీజం, ఫైల్స్‌లకు శస్త్ర చికిత్స చేయడమే కాకుండా సెక్స్ సమస్యలకు చక్కటి వైద్యం అందిస్తున్నారు. మహిళల ఆరోగ్య సమస్యలకు చికిత్స, కాన్పులు చేయడంలో మంచి పేరుపొందారు. సిజేరియన్ ఆపరేషన్ అవసరం లేకుండా నార్మల్ కాన్పులు చేసేందుకే ఇక్కడ డాక్టర్లు ప్రయత్నిస్తున్నారు. జనరల్ సర్జరీను తక్కువ ఖర్చుతో చేస్తున్న చాతుర్య హాస్పిటల్ కూడా లంబాడిడొంకలోనే ఉంది. 20 ఏళ్ల అనుభవం కలిగిన డాక్టర్ శివ ప్రసాదరాజు ఇప్పటికే ఎన్నో వేల ఆపరేషన్లు చేసి మంచి హస్తవాసి కలిగిన వైద్యుడిగా మన్ననలు పొందుతున్నారు. ఇక లంబాడిడొంకలోని కేర్ దంత వైద్యశాల గత 13 ఏళ్లుగా నగర ప్రజలతో పాటుగా జిల్లా ప్రజలకు ఆధునిక వైద్యాన్ని అందిస్తుంది. ఇంప్లాంట్ డెంచర్స్, ఫిక్స్‌డ్ డెంచర్స్‌లో అపార అనుభవం కలిగిన డాక్టర్ వేణుగోపాల్ కట్టుడుపళ్ల స్పెషలిస్టుగా పేరొందారు. ఎత్తు పళ్లు, వంకర పళ్లకు అత్యాధునిక ఇన్విజలింగ్ వైద్యం చేయడంలో దిట్ట. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్, రిటైర్డ్ ఉద్యోగులు, వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత దంత వైద్య సదుపాయం అందిస్తున్నారు. పండరీపురం బైపాస్‌రోడ్డులో ఉన్న ఫెర్టికేర్ ఐవీఎఫ్ సెంటర్ గత రెండున్నరేళ్లుగా ఒంగోలులో అత్యున్నత సేవలందిస్తూ సంతానం లేని వారికి వరప్రసాదినిగా మారింది. ఈ రెండున్నరేళ్లలో 500 మంది దంపతులకు ఐవీఎఫ్ ద్వారా చికిత్స అందించి సంతానప్రాప్తి కల్పించారు. తక్కువ ఖర్చుతోనే అత్యున్నత సేవలందిస్తూ ప్రకాశం జిల్లాలో మంచి గుర్తింపు సాధించారు. డాక్టర్ శ్రావణి రెడ్డి, డాక్టర్ ఉజ్వల జాస్తిలు విశేష అనుభవంతో సేవలందిస్తున్నారు. క్లౌపేటలోని జాయ్ ఆస్పత్రిలో ఆండ్రాలజీ, ఫెర్టిలిటీలో అత్యాధునిక వైద్యం అందిస్తున్నారు. సంతానం లేని మహిళలకు డాక్టర్ జిన్సి మాథ్యు తక్కువ ఖర్చుతోనే ఫెర్టిలిటీ చికిత్స అందిస్తున్నారు. నగరంలో తక్కువ కాలంలోనే ఫెర్టిలిటీ చికిత్సలో మంచి గుర్తింపు సాధించారు. తక్కువ ఖర్చుతోనే వైద్య సేవలందిస్తున్నారు. ఆండ్రాలజీ విభాగంలో డాక్టర్ నోయల్ జాన్‌కు మంచి గుర్తింపు ఉంది.



















यूनियन बैंक / Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ వద్దతాకట్టు / ఛార్జ్‌లో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారివారు దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనుటడినది, వాటిని సెక్యూర్డ్ క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.31.01.2024 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

దర్శి బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ షాహీర్ | సంప్రదించవలసిన ఫోన్ నెం.9533435678

1) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1. మెస్సర్స్ శ్రీ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటి, దర్శి, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు సెక్రెటరీ మరియు కరస్పాండెంట్, శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, సత్రం వీధి, దర్శి. 2. శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, తండ్రి : ఇ.బ్రహ్మారెడ్డి - సెక్రెటరీ & కరస్పాండెంట్ చిరునామా : ఇ.సి.ఆర్. మోడల్ గ్రామం, చింతలపాలెం రోడ్, దర్శి-523247. 3. శ్రీ మూలే గోపాల్ రెడ్డి, తండ్రి : రత్తయ్య, ట్రైనర్, చిరునామా : 14-215/1, అద్దంకి రోడ్, ఆటో నగర్, దర్శి-523247. 4. శ్రీ ఇస్తలమూడి రాజారామిరెడ్డి, తండ్రి : ఇ.బ్రహ్మారెడ్డి, ప్రెసిడెంట్, చిరునామా : 14-185, పూలబయిట్ల, అద్దంకి రోడ్, దర్శి. 5. శ్రీ ఇస్తలమూడి బ్రహ్మారెడ్డి, తండ్రి : సుబ్బారాయుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, పూలబయిట్ల, అద్దంకి రోడ్, దర్శి. 6. శ్రీమతి ఇస్తలమూడి రమణమ్మ, భర్త : ఇ.బ్రహ్మారెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, పూలబయిట్ల, అద్దంకి రోడ్, దర్శి. 7. శ్రీమతి మూలే శ్యామల, భర్త : మూలే గోపాల్ రెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-215/1, అద్దంకి రోడ్, ఆటో నగర్, దర్శి-523247. 8. శ్రీమతి ఇస్తలమూడి రాగలత, భర్త : ఇస్తలమూడి చెన్నారెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : ఇ.సి.ఆర్. మోడల్ గ్రామం, చింతలపాలెం రోడ్, దర్శి-523247. 9. శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, తండ్రి : సుబ్బారాయుడు - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : ఇ.సి.ఆర్. మోడల్ గ్రామం, చింతలపాలెం రోడ్, దర్శి-523247. 10. శ్రీమతి కొమ్మనేని మాధవి హారిక, భర్త : శ్రీ ఇస్తలమూడి రాజారామిరెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, పూలబయిట్ల, అద్దంకి రోడ్, దర్శి. 11. శ్రీ రావి సూరిబాబు, తండ్రి : శ్రీ రామారావు, గరికపాలెం గ్రామం, కాకుమాను మండలం, గుంటూరు జిల్లా.

బకాయి మొత్తం : తేది: 31.12.2023 నాటికి రూ.8,81,11,560/- (అక్షరాలా ఎనిమిది కోట్ల ఎనభై ఒక్క లక్షల పదకొండు వేల ఐదు వందల అరవై రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, దర్శి మండలం మరియు గ్రామం, పొదిలి రోడ్డు, చలివేంద్రం, సర్వే నెం.216/2 & 216/3 లలోని 18392 చ.గ.లు విస్తీర్ణం గల భూమి మరియు స్కూల్ భవనము టైటిల్ డీడ్స్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడిన మెస్సర్స్ శ్రీ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.368/2001, తేది.30-03-2001 మరియు దస్తావేజు నెం.369/2001, తేది.30-03-2001 (ప్రకారం) హద్దులు : తూర్పు : సర్వే నెం.216/4 లోని దర్శి - అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటి, సెక్రెటరీ మరియు కరస్పాండెంట్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న ఇస్తలమూడి చెన్నారెడ్డి గారి స్థలము, దక్షిణం : దారం లక్ష్మీరెడ్డి గారి భూమి, పడమర : వీరం రెడ్డి సుబ్బారెడ్డి గారి భూమి, ఉత్తరం : సావిత్రమ్మ గారి భూమి.

రిజర్వు ధర : రూ.4,40,10,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.44,01,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.4,41,000/-

ఆస్తి నెం.2 : దర్శి, పూలబయిట్ల, సమీప డోర్ నెం.14-185తో, సర్వే నెం.68/1బి2 వద్ద సుమారు 204.44 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ ఖాళీ స్థలము మరియు రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ భవనము టైటిల్ డీడ్స్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడిన శ్రీ ఇస్తలమూడి రాజా రామిరెడ్డి, తండ్రి : బ్రహ్మారెడ్డి గారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.3394/2014, తేది. 27-09-2014 (ప్రకారం) హద్దులు : తూర్పు : మారం శ్రీనివాసరెడ్డి గారి మిగిలిన స్థలము, దక్షిణం : కొండ బాట మరియు ఎస్.శ్రీనివాసరెడ్డి, పడమర : 16 అడుగులు వెడల్పు రోడ్డు, ఉత్తరం : కె.మాధవి హారిక గారి స్థలము (ఈ సర్వే నెం.లోని).

రిజర్వు ధర : రూ.43,00,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.4,30,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.43,000/-

ఆస్తి నెం.3 :ప్రకాశం జిల్లా, దర్శి మండలం మరియు గ్రామం, రవి అరి వెంచరుకు తూర్పు వైపున సమీప డోర్ నెం.14-410, సర్వే నెం.340/3బి వద్ద 203.25 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ రెసిడెన్షియల్ ఖాళీ స్థలము మరియు అందలి రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ భవనము సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన టైటిల్ డీడ్స్ శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి గారికి చెందిన ఆస్తి.(దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.1710/2011, తేది.01-07-2014 (ప్రకారం) హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : పిచ్చుల లక్ష్మీనారాయణ రెడ్డి మరియు ఇతరుల స్థలము, పడమర : గోగు వెంకయ్య గారి భూమి, ఉత్తరం : ప్లాటు నెం.65 లోని పి.వెంకట రెడ్డి గారి స్థలము.

రిజర్వు ధర : రూ.36,45,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,64,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.37,000/-

ఆస్తి నెం.4 : ఎ) దర్శి మండలం, చలివేంద్రం గ్రామం, సర్వే నెం.217/1లోని సుమారు మొత్తం ఎ.2.00 సెంట్లు ఖాళీ స్థలము టైటిల్ డీడ్స్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడిన మెస్సర్స్ శ్రీ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.269/2001, తేది.14-03-2001 ప్రకారం) హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : తెల్లాకుల మోహన రావు మరియు ఇతరుల భూమి, పడమర : మెస్సర్స్ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటి, సెక్రెటరీ మరియు కరస్పాండెంట్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి గారికి చెందిన సర్వే నెం.216/4 లోని స్థలము, ఉత్తరం : మెస్సర్స్ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ, సెక్రెటరీ మరియు కరస్పాండెంట్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి గారికి చెందిన సర్వే నెం.217/1 లోని స్థలము.

పై హద్దుల మధ్య దర్శి మండలం, చలివేంద్రం గ్రామం, సర్వే నెం.217/1 లోని ఎ.2.00 సెంట్లు విస్తీర్ణం ఖాళీ స్థలము గా గల ఆస్తి.

రిజర్వు ధర : రూ.39,37,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,93,700/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.40,000/-

బి) దర్శి మండలం, చలివేంద్రం గ్రామం, సర్వే నెం.217/1లోని సుమారు మొత్తం ఎ.3.96 సెంట్లు ఖాళీ స్థలము టైటిల్ డీడ్స్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడిన మెస్సర్స్ శ్రీ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి చెందినది.(దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.270/2001, తేది.14-03-2001 (ప్రకారం) హద్దులు : తూర్పు : రోడ్డు కొంతమేర మరియు మెస్సర్స్ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ, సెక్రటరీ మరియు కరస్పాండెంట్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి గారికి చెందిన సర్వే నెం. 217/1 లోని స్థలము కొంతమేర, దక్షిణం : తెల్లాకుల మోహన రావు మరియు ఇతరుల భూమి, పడమర : అనధీనం భూమి, ఉత్తరం : పోలు సావిత్రమ్మ మరియు అనధీనం గార్ల భూమి.

పై హద్దుల మధ్య దర్శి మండలం, చలివేంద్రం గ్రామం, సర్వే నెం.217/1 లోని ఎ.3.96 సెంట్లు విస్తీర్ణం ఖాళీ స్థలము గా గల ఆస్తి.

సి) దర్శి మండలం, చలివేంద్రం గ్రామం, సర్వే నెం.216/4లోని సుమారు మొత్తం ఎ.1.30 సెంట్లు ఖాళీ స్థలము టైటిల్ డీడ్స్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడిన మెస్సర్స్ శ్రీ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి చెందినది.(దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.270/2001, తేది.14-03-2001 (ప్రకారం) హద్దులు : తూర్పు : అనధీనం భూమి, దక్షిణం : అనధీనం భూమి, పడమర : వీరం రెడ్డి నరసయ్య గారి భూమి, ఉత్తరం : అనధీనం భూమి.

పై హద్దుల మధ్య దర్శి మండలం, చలివేంద్రం గ్రామం, సర్వే నెం.216/4 లోని ఎ.1.30 సెంట్లు విస్తీర్ణం ఖాళీ స్థలము గా గల ఆస్తి.

రిజర్వు ధర : రూ.96,57,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.9,65,700/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.97,000/-

ఆస్తి నెం.5 : ప్రకాశం జిల్లా, దర్శి మండలం, చింతలపాలెం, ఇసిఆర్ మోడల్ గ్రామం, వార్డు నెం.14, సర్వే నెం.726/1, 726/2 వద్ద 4 ప్లాట్ నెం.లు 36, 37, 73, 74లో (ప్రతి ప్లాట్ విస్తీర్ణం 165 చ.గ.లు) 660.00 చ.గ.ల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన టైటిల్ డీడ్స్ సెమీ-అర్బన్ నివాస ఖాళీ స్థలము మరియు అందలి నివాస కింది అంతస్తు భవనము శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి గారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.4917/2018, తేది.12.07.2018 మరియు రెండవ దస్తావేజు నెం.4928/2018, తేది.12.07.2018 (ప్రకారం). హద్దులు : తూర్పు : 33 అ. వెడల్పు రోడ్డు-ఈ వైపు 66 అ., దక్షిణం : 33 అ. వెడల్పు రోడ్డు -ఈ వైపు 90 అ., పడమర : 33 అ.ల వెడల్పు రోడ్డు-ఈ వైపు 66 అ., ఉత్తరం : ప్లాట్ నెం.35 మరియు 75 యొక్క స్థలం-ఈ వైపు 90 అ.

రిజర్వు ధర : రూ.64,64,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.6,46,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.65,000/-

ఆస్తి నెం.6 : చింతలపాలెం గ్రామమునకు దక్షిణ ముఖంగా, దర్శి, ఇసిఆర్ మోడల్ గ్రామం, వార్డు నెం.14, సర్వే నెం.726, సబ్ డివిజన్ చేసిన తరువాత 726/5బి వద్ద ప్లాట్ నెం.లు 389, 390, 420, 421లో 1214.48 చ.గ.లు విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన టైటిల్ డీడ్స్ సెమీ అర్బన్ నివాస డీటీసీపీ వారు ఆమోదించిన 4 ఖాళీ ప్లాట్స్ శ్రీమతి మూలే శ్యామల భర్త: మూలే గోపాలరెడ్డి గారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.3931/2015, తేది.16.07.2015 (ప్రకారం).

ఐటమ్ ఎ: ప్లాట్ నెం.389నకు హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.421 యొక్క స్థలం-ఈ వైపు 33 అ., దక్షిణం :ప్లాట్ నెం.390 యొక్క స్థలం (ఐటమ్ నెం.బి) -ఈ వైపు 70 అ., పడమర : 33 అ.ల రోడ్డు-ఈ వైపు 33 అ., ఉత్తరం : ప్లాట్ నెం.388 యొక్క స్థలం-ఈ వైపు 70 అ. ఈ పై హద్దులలో ప్లాట్ నెం.389 యొక్క ఖాళీ స్థలం విస్తీర్ణం 256.66 చ.గ.లు.

ఐటమ్ బి: ప్లాట్ నెం.390నకు హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.420 యొక్క స్థలం-ఈ వైపు 33 అ., దక్షిణం : 33 అ.ల రోడ్డు -ఈ వైపు 70 అ., పడమర : 33 అ.ల రోడ్డు-ఈ వైపు 33 అ., ఉత్తరం : ప్లాట్ నెం.389 యొక్క స్థలం (ఐటమ్ నెం.ఎ) -ఈ వైపు 70 అ. ఈ పై హద్దులలో ప్లాట్ నెం.390 యొక్క ఖాళీ స్థలం విస్తీర్ణం 256.66 చ.గ.లు.

ఐటమ్ సి: ప్లాట్ నెం.420నకు హద్దులు : తూర్పు : 40 అ.ల రోడ్డు-ఈ వైపు 35.90 అ., దక్షిణం : 33 అ.ల రోడ్డు -ఈ వైపు 100.90 అ., పడమర : ప్లాట్ నెం.390 యొక్క స్థలం (ఐటమ్ నెం.బి)-ఈ వైపు 33 అ., ఉత్తరం : ప్లాట్ నెం.421 యొక్క స్థలం (ఐటమ్ నెం.డి) -ఈ వైపు 87 అ. ఈ పై హద్దులలో ప్లాట్ నెం.420 యొక్క ఖాళీ స్థలం విస్తీర్ణం 358.47 చ.గ.లు.

ఐటమ్ డి: ప్లాట్ నెం.421నకు హద్దులు : తూర్పు : 40 అ.ల రోడ్డు-ఈ వైపు 35.90 అ., దక్షిణం : ప్లాట్ నెం.420 యొక్క స్థలం (ఐటమ్ నెం.సి) -ఈ వైపు 87 అ., పడమర : ప్లాట్ నెం.389 యొక్క స్థలం (ఐటమ్ నెం.ఎ)-ఈ వైపు 33 అ., ఉత్తరం : ప్లాట్ నెం.422 యొక్క స్థలం -ఈ వైపు 73 అ. ఈ పై హద్దులలో ప్లాట్ నెం.421 యొక్క ఖాళీ స్థలం విస్తీర్ణం 343.69 చ.గ.లు.

రిజర్వు ధర : రూ.39,88,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,98,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.40,000/-

2) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) మెస్సర్స్ శ్రీ లక్ష్మి ఏజెన్సీస్ ఏకైక ప్రొప్రయిటర్ శ్రీ మూలే గోపాల్ రెడ్డి, ఇంటి నెం.14-215/1, పూలబయిట్ల, అద్దంకి రోడ్డు, దర్శి మండలం, ప్రకాశం జిల్లా-523247. 2) శ్రీ మూలే గోపాల రెడ్డి, తండ్రి. మూలే రత్తయ్య, చిరునామా-1 : సర్వే నెం. 726/1, 726/2, ప్లాట్ నెం.లు.29, 30, 80 & 81, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామం వెంచర్, దక్షిణం వైపు ఏరియా దగ్గర నుండి చింతలపాలెం రోడ్డు, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523247. చిరునామా-2 : డి.నెం.14/215/1, ఆటోనగర్ దగ్గర, అద్దంకి రోడ్డు, పూలబయిట్ల, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523247. 3) శ్రీ ఇస్తలమూడి చెన్నా రెడ్డి, తండ్రి. బ్రహ్మా రెడ్డి, చిరునామా-1 : 14-171ఎ, పూలబయిట్ల, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523271. చిరునామా-2 : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు.36, 37, 73 & 74, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామం వెంచర్, దక్షిణం వైపు ఏరియా దగ్గర నుండి చింతలపాలెం రోడ్డు, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523247. 4) శ్రీ ఇస్తలమూడి రాజా రామి రెడ్డి, తండ్రి. బ్రహ్మా రెడ్డి చిరునామా-1 : డి.నెం.2-58, రెడ్డి పాలెం, పైడిపాడు, ప్రకాశం జిల్లా-523271. చిరునామా-2 : ప్లాట్ నెం.1, సర్వే నెం.68/1బి2, డి.నెం.4-185 దగ్గర, పూలబయిట్ల, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523247. 5) శ్రీమతి మూలే శ్యామల, భర్త. మూలే గోపాల రెడ్డి, చిరునామా : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు.29, 30, 80 & 81, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామం వెంచర్, దక్షిణం వైపు ఏరియా దగ్గర నుండి చింతలపాలెం రోడ్డు, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523247.

బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.1,07,95,160/-(అక్షరాలా ఒక కోటి ఏడు లక్షల తొంభై ఐదు వేల నూట అరవై రూపాయలు మాత్రమే) + వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా.

స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

ఆస్తి-1 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.లు.426, 427, 428, 429, 430, 431, 440, 441, 442 & 443 సంబంధి మొత్తము 2274.99 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి.

ఐటమ్-1 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.426 సంబంధి 252.00 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : 40 అ.ల రోడ్డు-ఈ భాగము 35.9 అ.లు, దక్షిణం : ప్లాట్ నెం.427 యొక్క స్థలం-ఈ భాగము 76.6 అ.లు, పడమర : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 33 అ.లు, ఉత్తరం : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 61.9 అ.లు.

ఐటమ్-2 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.427 సంబంధి 303.00 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : 40 అ.ల రోడ్డు-ఈ భాగము 35.9 అ.లు, దక్షిణం : ప్లాట్ నెం.428, 443 యొక్క స్థలం-ఈ భాగము 88.8 అ.లు, పడమర : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 33 అ.లు, ఉత్తరం : ప్లాట్ నెం.426 యొక్క స్థలం-ఈ భాగము 75.6 అ.లు.

ఐటమ్-3 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.428 సంబంధి 165.00 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2016, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.443 యొక్క స్థలం-ఈ భాగము 33 అ.లు, దక్షిణం : ప్లాట్ నెం.429 యొక్క స్థలం-ఈ భాగము 45 అ.లు, పడమర : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 33 అ.లు, ఉత్తరం : ప్లాట్ నెం.427 యొక్క స్థలం-ఈ భాగము 45 అ.లు.

ఐటమ్-4 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.429 సంబంధి 183.33 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2016, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.442 యొక్క స్థలం-ఈ భాగము 33 అ.లు, దక్షిణం : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 65 అ.లు, పడమర : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 33 అ.లు, ఉత్తరం : ప్లాట్ నెం.428 యొక్క స్థలం-ఈ భాగము 66 అ.లు.

ఐటమ్-5 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.430 సంబంధి 238.33 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.441 యొక్క స్థలం-ఈ భాగము 33 అ.లు, దక్షిణం : ప్లాట్ నెం.431 యొక్క స్థలం-ఈ భాగము 65 అ.లు, పడమర : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 33 అ.లు, ఉత్తరం : ప్లాట్ నెం.429 యొక్క స్థలం-ఈ భాగము 65 అ.లు.

ఐటమ్-6 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.431 సంబంధి 238.33 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.440 యొక్క స్థలం-ఈ భాగము 33 అ.లు, దక్షిణం : ప్లాట్ నెం.432 యొక్క స్థలం-ఈ భాగము 65 అ.లు, పడమర : 33 అ.ల రోడ్డు-ఈ భాగము 33 అ.లు, ఉత్తరం : ప్లాట్ నెం.430 యొక్క స్థలం-ఈ భాగము 65 అ.లు.

